క్లుప్తంగా

ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే బాలరాజు హాజరు



ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న బాలరాజు

బుట్టాయగూడెం : మండలంలోని దొరమామి డిలో ఆదివారం సాయంత్రం మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రార్థనలు చేశారు. ఆయన ముస్లింలకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఇఫ్తార్ విందు స్వీకరించారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు

కొయ్యలగూడెం: జగనన్న మండల సచివాలయాల కన్వీనర్ నూకల రాముని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పరామర్శించారు. రాము తండ్రి వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందడంతో రాము కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొయ్యలగూడెంలోనే కాక దెందులూరు మండలం గాలాయగూడెంలో వెంకటేశ్వరరావు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం నాయకునిగా సేవలందించారని, తండ్రి స్ఫూర్తితో కుమారుడైన రాము పార్టీకి అంకితభావంతో కృషి చేస్తున్నారన్నారు. వెంకటేశ్వరరావు మృతి పార్టీకి సైతం తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు మంతెన సోమరాజు, టౌన్ కన్వీనర్ సంకుకొండ, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



కన్నాయిగూడెంలో బ్రహ్మంగారి ఆలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న దాతలు

కొయ్యలగూడెం : పొంగుటూరు పంచాయతీ కన్నాయగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు విరాళం అందజేశారు. ఆదివారం ధ్వజస్తంభ నిర్మాణ నిమిత్తం శ్రీరామ స్నేహితుల బృందం, ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రూ.25,119 సర్పంచ్ పసుపులేటి రాంబాబు సమక్షంలో ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు. యర్నగూడెం, పొంగుటూరు ప్రధాన రహదారికి చెరువులో నిర్మిస్తున్న ఆలయానికి భక్తులు నేరుగా కమిటీ సభ్యులకు విరాళాలు అందించాలన్నారు.

కంటి వ్యాధులపై అప్రమత్తత అవసరం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): కంటికి సంబంధించిన వ్యాధులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని పరమహంస యోగానంద నేత్ర వైద్యశాలకు చెందిన వైద్య నిపుణులు సూచించారు. ఆదివారం స్థానిక పేరయ్య కోనేరు ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి మానేపల్లి రామారావు ఆధ్వర్యంలో వ్యాపారవేత్త వీవీ బాలకృష్ణారావు సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వ్యాధులకు సంబంధించి ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి కంటి చూపును పరిరక్షించుకోవాలన్నారు. లేని పక్షంలో కంటి చూపునకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ శిబిరంలో 165 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో 24 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వీరికి శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి తగిన ఏర్పాటు చేశారు. అలాగే మరో 36 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. చెన్నా వెంకట్రామయ్య, అల్లం వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

ఘనంగా హాసం క్లబ్ వార్షికోత్సవం



హాసం క్లబ్ కన్వీనర్ జీఎస్ఆర్ శర్మ దంపతులను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన హాసం క్లబ్ వార్షికోత్సవం ఆదివారం స్థానిక రామచంద్రరావు పేట మార్కండేయ వేద పాఠశాలలో ఘనంగా జరిగింది. తొలుత సభ్యులు హాస్యపూరితంగా జోకులు చెప్పి నవ్వించారు. అనంతరం వివిధ సినిమాల్లోని హాస్యపు సన్నివేశాలను గుర్తు చేసి సభికులకు వినోదం పంచారు. దివంగత నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన నటించిన వివిధ చిత్రాల్లోని పాటలను కొంతమంది సభ్యులు శ్రావ్యంగా ఆలపించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా హాసం క్లబ్ కన్వీనర్ జీఎస్ఆర్ శర్మ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బాబి, శ్రీహరి కోటి, ఏ.మహీధర్, ఎస్.చంద్ర, పల్లా గంగాధర చయనులు, టి.శుభ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనకు ప్రజలే అండ

ద్వారకాతిరుమల : జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని దొరసానిపాడు గ్రామంలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో పాల్గొన్న ఎమ్మెల్యే తలారి మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. గృహ యజమానుల అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పారదర్శక పాలనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తూ, మద్దతు ఇస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగిస్తున్నారని, మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, బొండాడ వెంకన్నబాబు, సచివాలయాల మండల కన్వీనర్ భోగరాజు చిన్నచిన్ని, సర్పంచ్ లక్కాబత్తుల సిద్ధిరాజు, ఎంపీటీసీ అల్లాడ హరేరామకృష్ణ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మట్టా వెంకట్రావు, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మల్లెపూడి నాగమణి, మద్దిపాటి చిన్న సోమేశ్వరరావు, దిర్శిపాం అన్నవరం, శ్రీవారి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుడు మానుకొండ సుబ్బారావు, డీజే, మానుకొండ రాంబాబు, చిట్టిబొమ్మ ప్రసాద్, దాకారపు బంగారమ్మ, అగియ్య, కేవీఆర్, మానుకొండ భీమయ్య, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, యిమ్మడి నాగు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రుద్ర శివాజీ, బొండాడ సాత్యకిరావు, అచ్యుత ఏసుబాబు, సర్పంచ్ కుంటం స్వర్ణలత తదితరులున్నారు.



దొరసానిపాడులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు



జంగారెడ్డిగూడెంలో జగనన్న స్టిక్కర్‌ను అతికిస్తున్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి

మహిళా సాధికారతే ధ్యేయం

జంగారెడ్డిగూడెం : మహిళా సాధికారతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పీపీఎస్ చంద్రరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో 9వ రోజు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, మహిళలంతా జగనన్నకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కన్వీనర్ బత్తిని చిన్న, గెద్దాడ రాజు, బల్ల నాని, జహీర్ సుభాని, శ్రీనివాస్ యాదవ్, వీరబాబు యాదవ్, 24, 25 వార్డు కౌన్సిలర్‌లు లోకవరపు వెంకటేశ్వరరావు, దొంతు మాధవ రాజు, సింగంపల్లి భాను, తరుణ్, పావని, మహాలక్ష్మి, సత్యవతి, సూర్యకిరణ్, మధురవాణి, వెంకటలక్ష్మి, స్వరూప, అంజలి, వలంటీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల విశ్వాసమే వైఎస్సార్ సీపీకి కొండంత అండ అని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతీ ఒక్కరూ సంతృప్తిగా ఉన్నారని 18వ వార్డు కౌన్సిలర్, సచివాలయ కన్వీనర్ మేడవరపు జ్యోతి సాగర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 7వ సచివాలయం పరిధి 18వ వార్డులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల బూత్ రీజనల్ కోఆర్డినేటర్ బీవీఆర్ చౌదరి, మేడవరపు విద్యాసాగర్, దున్న బుజ్జి, చింత అనిల్ కుమార్ గౌడ్, సంకు సురేష్, చిప్పాడ వెంకన్న, దోరేపల్లి విజయ్, గృహ సారథులు మోహన్ కృష్ణ, సత్యనారాయణ, వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలుద్దాం

లింగపాలెం : ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహనరెడ్డి అండగా నిలబడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కన్వీనర్ మందలపు నరసింహరావు అన్నారు. ఆదివారం కె.గోకవరం, పాశ్యానగరం గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. నరసింహారావు, రఘు, పార్టీ శ్రేణులు ప్రజలకు సంక్షేమ లబ్ధిని వివరించి జగనన్న డోర్ స్టిక్కర్లు పంపిణీ చేశారు.

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత

చింతలపూడి : వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానిక గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మిరియాల దిలీప్ అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని మోడల్ కాలనీలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పథకాలను వివరించారు. కాలనీలో పి.అచ్చియ్య అనే వ్యక్తికి మంజూరైన వైఎస్సార్ హెల్త్ కార్డును అందచేశారు. కార్యక్రమంలో దేవానంద్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అందువల్లే ప్రజలు మా నమ్మకం నువ్వే జగన్ అని నినదిస్తున్నారని ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. యర్రంపల్లిలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరిగి మానమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో గోపిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం 18వ వార్డులో కరపత్రం అందజేస్తున్న దృశ్యం



కె.గోకవరంలో స్టిక్కరింగ్‌లు అందజేస్తున్న కన్వీనర్ నరసింహారావు



మోడల్ కాలనీలో ఓ వ్యక్తికి వైఎస్సార్ హెల్త్ కార్డును అందజేస్తున్న దృశ్యం

అగ్నిప్రమాదాలపై అవగాహన



లక్కీటవర్స్‌లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : అగ్నిమాపక వారోత్సవాలు 3వ రోజు జంగారెడ్డిగూడెంలో నిర్వహించారు. అగ్నిమాపక అధికారి జి.అబ్రహం ఆధ్వర్యంలో స్థానిక లక్కీ టవర్స్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ వాసులకు గ్యాస్ ప్రమాదాలు, ఇతర అగ్నిప్రమాదాలు చోటు చేసుకునే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అగ్నిప్రమాద నివారణను సూచించే అంశాలతో కూడిన కరపత్రాన్ని ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ వాసులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్లతో మెరుగైన వైద్యసేవలు

జంగారెడ్డిగూడెం రూరల్ : ప్రతి గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్‌నెస్ సెంటర్లు అందుబాటులోకి తీసుకువస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా తెలిపారు. మండలంలోని చక్రదేవరపల్లి, తిరుమలాపురం గ్రామాల్లో రూ:17.50 లక్షల నిధుల చొప్పున ఏర్పాటు చేసిన వైఎస్సార్ వెల్‌నెస్ సెంటర్లను ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం వెల్‌నెస్ సెంటర్లలో ఎమ్మెల్యే ఎలీజా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాల్లో వెల్‌నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు, సచివాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజల వద్దకు సేవలందించే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వెల్‌నెస్ సెంటర్లలో అన్ని రకాల ఔషధాలను అందుబాటులో ఉంచడంతో పాటు, బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన వారిచే వైద్య సేవలు అందిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, వాటిని తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సర్పంచ్‌లు కనుపర్తి శ్రీనివాస్, గుబ్బల సత్యవేణి, పారేపల్లి నాగేంద్ర, లక్కాబత్తుల నాగరాజు, సాయిల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, కోఆప్షన్ సభ్యులు లాల్, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, సొసైటీ చైర్మన్లు కొలను వాడ సాయిరాజు, రాజులపాటి అన్నవరం, ఎంపీటీసీ వేముల రత్నకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు కనుపర్తి వేణుమాధవ్, మణికె సత్యనారాయణ, దండు ధనరాజు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



చక్రదేవరపల్లిలో వెల్‌నెస్ సెంటర్‌లో వైద్య సేవలు పొందుతున్న ఎమ్మెల్యే ఎలీజా

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్

చక్రదేవరపల్లిలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. లబ్ధిదారుల అనుమతితో వారి ఇంటి డోర్లపై ఎమ్మెల్యే ఎలీజా జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఉత్సాహంగా గడపగడపకు



నరసన్నపాలెంలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా

లింగపాలెం : లింగపాలెం మండలం నరసన్నపాలెం సచివాలయం పరిధిలో ఆదివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత ముసునూరి వెంకటేశ్వరరావు, పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, పథకాలకు ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నారా అని ప్రజలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నాలుగేళ్లుగా సీఎం వైఎస్ జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మందలపు సాయిబాబు, మండల సచివాలయ ఇన్‌చార్జి అన్నపనేని శాంతరావు, ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ కుప్పాల రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు మందలపు నరసింహారావు, యలమంచిలి సత్తిబాబు, ఉప్పలపాటి గోపి, నూతలపాటి శ్రీను, చీదరాల ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు అభినందనీయం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం : గిరిజన ప్రాంతంలోని ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆదివారం రాజమండ్రికి చెందిన సాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే తెల్లం బాలరాజుతోపాటు సాయి హాస్పటల్ ఎండీ డాక్టర్ విజయ్ కుమార్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో గుండె, నరాలు, మెదడు, ఎముకలు, కిడ్నీలో రాళ్ల సమస్యలు, ఊపిరితిత్తులు, గ్యాస్ సమస్యతో పాటు చెవి, ముక్కు, గొంతు వంటి సమస్యలతో బాధపడేవారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో బాలరాజు దగ్గరే ఉండి అందరికీ వైద్య పరీక్షలు చేయించారు. ఆపరేషన్ అవసరమైన రోగులను రాజమండ్రికి రిఫర్ చెయ్యగా వీరికి తమ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తామని ఎండీ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.శ్రీహరి, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్‌లు తెల్లం వెంకాయమ్మ, బన్నే బుచ్చిరాజు, కె.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ మొడియం వెంకమ్మ, నాయకులు మట్టా సత్తిపండు, నక్కా శివాజీ, అనుపోజు మురళి, తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్య సేవలు అందించిన వైద్యులను బాలరాజు సన్మానించారు.

విద్యార్థుల నిరాహార దీక్షకు మద్దతు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు సాధించుకునేందుకు విద్యార్థి సంఘాలు సోమవారం నుంచి చేపట్టనున్న నిరాహార దీక్షకు తన మద్దతు ఉంటుందని ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల స్థాపించి 15 ఏళ్లు గడుస్తున్నప్పటికీ స్థలం కేటాయించి భవన నిర్మాణాలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. అనేక విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా 2008లో డిగ్రీ కళాశాల మంజూరైందని, అప్పటి నుంచి ఎన్ని ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ భవన నిర్మాణం కార్యరూపం దాల్చలేదన్నారు. జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆ కళాశాల భవనంలో సర్దుకుని తరగతులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అనేక సార్లు ఉన్నతాధికారులకు, మంత్రుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లినప్పటికీ ఫలితం లేదన్నారు. ఏలూరులో ఇప్పటివరకు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలుగా ఉన్న సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల, సెయింట్ థెరిస్సా డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం ఎయిడెడ్ ఉపసంహరించుకోవడంతో ప్రైవేట్ కళాశాలలుగా మారిపోయాయని, దీంతో పేద విద్యార్థులకు డిగ్రీ చదివే అవకాశం ఉన్న ఏకైక కళాశాలగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒక్కటే అందుబాటులో ఉందన్నారు. విద్యార్థుల ఆందోళనలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.

హెచ్ఎంలను బాధ్యులు చేయడం తగదు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం చేపట్టిన మన బడి నాడు - నేడు కార్యక్రమంలో తలెత్తే సమస్యలకు ప్రధానోపాధ్యాయులను బాధ్యులను చేయడం తగదని జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు డీవీ రమణ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సంఘ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. వేసవి సెలవుల ప్రారంభం లోగానే ఉన్నత పాఠశాలలకు రాత్రి కాపలాదారులను ప్రభుత్వం నియమించాలని కోరారు. ప్రతి పాఠశాలకు కంప్యూటర్ ఆపరేటర్, బోధనేతర సిబ్బందిని నియమించాలన్నారు. పాఠశాలలకు ఇప్పటివరకు 20 శాతం నిధులను మాత్రమే విడుదల చేశారని, మిగిలిన నిధులను పూర్తి స్థాయిలో వెంటనే విడుదల చేయాలని కోరారు. పాఠశాలల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు బాక్స్‌లను ప్రధానోపాధ్యాయులు లేక ఉపాధ్యాయులు మండల కార్యాలయాలకు తీసుకువెళ్లడం వంటి చర్యలను నిలుపుదల చేయాలని కోరారు. పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని, వచ్చే ఏడాదికి రాబోయే విద్యా కానుక అన్ని వస్తువులను దఫదఫాలుగా కాకుండా ఒకేసారి అందించే ఏర్పాటు చేయాలన్నారు. సంఘ కార్యదర్శి ఏపీఎస్ఎన్ భాస్కర్, రాష్ట్ర కౌన్సిలర్లు వీ. విజయకుమార్, కే. సూర్యనారాయణ, గౌరవాధ్యక్షుడు పీవీ రామశర్మ, డివిజన్ అధ్యక్షుడు జీ ప్రకాష్ పాల్గొన్నారు.

కోర్టు సెంటర్‌లో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ఏలూరు టౌన్: ఏపీ ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో నగరంలోని కోర్టు సెంటర్ సమీపంలోని డ్రైవర్ల అసోసియేషన్ భవనం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలతో బాటసారులు, కార్మికుల దాహార్తిని తీర్చేందుకు సామాజిక బాధ్యతగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. బాటసారులకు మజ్జిగ చలివేంద్రం ద్వారా ఎంతో ఉపశమనం లభిస్తుందన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు దత్తి వేణు, మాజీ అధ్యక్షులు డీఎస్ కొండయ్య, సాల్మన్‌రాజు, వైజీఎల్ నారాయణ, ఆవుల రామారావు ఉన్నారు.

మానవత ఆర్థిక సహాయం

కొయ్యలగూడెం : కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కొయ్యలగూడెంకి చెందిన ఆకునూరి అప్పల నరసయ్యకు మానవత ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. బాధితునికి రూ. 3,500 ఆర్థిక సహాయం, సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పనాపల్లి వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి తిర్నాతి సిద్దార్థ, నిడదవోలు రామారావు, వీఎస్ఎన్ స్వామి, దిద్దే ఎబినేజర్, బవిరిశెట్టి నాగేశ్వరావు, గన్నిశెట్టి రామకృష్ణ, నల్లూరి రాజయ్య. సాలస భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న సర్పంచ్ అనూష

కామవరపుకోట : వేసవిలో గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా పంచాయతీ సిబ్బంది కృషి చేయాలని కామవరపుకోట సర్పంచ్ కరిపోతు అనూష భాగ్యరాజ్ అన్నారు. ఆదివారం కామవరపుకోట శివారు కొత్తూరు బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో పంచాయతీ పరిధిలో జనసంచార ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడూరి రంగబాబు, ఎంపీటీసీ పోలిమెట్ల ప్రశాంత్, కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే కరీముల్లా, రాష్ట్ర ముదిరాజ్ సంఘం డైరెక్టర్ చిక్కుళ్ళ శ్రీను, మేడంకి చిన్న, మోసే తదితరులు పాల్గొన్నారు.

బొర్రంపాలెంలో...

టి.నరసాపురం : బొర్రంపాలెంలో అంబేడ్కర్ చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన నల్లమెల్లి పండు జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని బొమ్మగాని బాలకృష్ణ ప్రారంభించారు. కన్వీనర్ విజయ్, వెంకటేశ్వరరావు, చిల్లర ప్రకాష్, కర్రె జక్కయ్య, యువకులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

జంగారెడ్డిగూడెం : కోడి పందేలపై దాడి నిర్వహించి నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఎం.సాగర్ బాబు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో కోడిపందేలు ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసి ఒక కోడి పుంజు, ఒక కోడి కత్తి, రూ.800 నగదు స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై చెప్పారు.

ఇరువర్గాలపై కేసుల నమోదు

కొయ్యలగూడెం : కొట్లాటకు దారి తీసిన ఘటనపై ఇరువర్గాల వారి ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై విష్ణువర్ధన్ పేర్కొన్నారు. మంగపతిదేవి పేట గ్రామానికి చెందిన చిడిపి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 8 మందిపై అట్రాసిటీ కేసు నమోదు చేయగా, అదే గ్రామానికి చెందిన జువ్వా సురేష్ ఫిర్యాదు మేరకు నలుగురు వ్యక్తులపై కొట్లాట కేసు నమోదు చేశామన్నారు.

అన్నసమారాధన

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక 43వ డివిజన్ కొత్తపేటలోని గిలకలగేటు సెంటర్‌లో శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం 31వ వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఉదయం సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు సమర్పించారు. అనంతరం నిర్వహించిన భారీ అన్నసమారాధనలో సుమారు 2 వేల మంది భక్తులు పాల్గొని బాబా ప్రసాదం స్వీకరించారు.